



యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో మాట్లాడుతున్న పుల్లయ్య

రోడ్లను వదలని మురుగునీరు

- లక్ష్మీ నగర్‌లో రోడ్లపై పారుతున్న మురుగునీరు - దోమలతో రోగాల బారిన పడుతున్న ప్రజలు
- సమస్య ఎన్నిసార్లు విన్నవించినా పట్టని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ 24వ వార్డు పరిధిలోని లక్ష్మీనగర్, జెఎన్.నగర్, పాలకొట్టాలు, మద్దూర్ సుబ్బారెడ్డినగర్‌లలో ఉన్న జనాభా మొత్తం 7, 484 మధ్య జనాభా నివసిస్తున్నారు. పేరుకే లక్ష్మీ నగర్ వర్షం పడితే రోడ్లపై మురుగునీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో ఆ శాస్త్రీయంగా, వాలు లేకుండా కాలువలు నిర్మాణం చేయడం వలన మురుగునీరు కాలువల్లో ప్రవహించకుండా నిలిచి ఉంటుంది. దీనికి తోడు ఓపెన్ డ్రెయిన్ వ్యవస్థ ఉండడంతో అక్కడ నివాసం ఉండే ప్రజలు తమ ఇండ్లలోని వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ క్యారీబ్యాగులు కాలువల్లో వేయడంవల్ల నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లడమే కాకుండా దోమలకు, పందులకు నిలయంగా మారింది. దోమ కాటు వల్ల ప్రజలు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, లాంటి జబ్బులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. వర్షం పడినప్పుడల్లా రోడ్లపై మురుగునీరు నిలిచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆ కాలనీ ప్రజలు ప్రజా ప్రతినిధులకు అధికారులకు వినతులు ఇచ్చినా చూస్తాం ,చేస్తాం అనడమే తప్ప వాటి పరిష్కార మార్గాలు అన్వేషించడం లేదు. జనాభా తక్కువ ఉన్న సమయంలో ఆ కాలనీ గుండా ప్రవహించే సుద్ద వాగు వెడల్పుగా ఉండేది. జనాభా పెరిగి వాగులు సైతం ఆక్రమించి ఇండ్లు నిర్మించుకోవడం వల్ల వర్షపు నీరు సాఫీగా వెళ్లకుండా ఎక్కువ కాలనీలోకి వస్తుంది. తగ్గు ప్రాంతాల్లో ఉండే ఇళ్లలో నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతుంటారు. లక్ష్మీ నగర్ నుండి కాలువల నీరంతా కేసి కెనాల్ అడుగుభాగం నుండి అండర్ టన్నల్ ద్వారా పోయే ఏర్పాటు ఉంది. జనాభా పెరిగి అవసరాలు పెరగడమే కాకుండా ఆక్రమణలు పెరగడంతోనీరు అండర్ టన్నల్ ద్వారా వేగంగా పోయే ఏర్పాటు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కెసి కెనాల్‌వెంట రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఆనుకొనిఉన్న ఇళ్లకు దారులులేక రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. పరిసర ప్రాంతాల ఇళ్లవారు వారికి అనుకూలంగా స్వతహాగా మెట్లను ఏర్పాటు చేసుకొని రోడ్డు ఎక్కి పోవాల్సిన పరిస్థితి ఉంది. కెనాల్ వెంట కాలనీలను కలుపుతూ రోడ్లు వేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు మారినా అధికారులు మారినా, లక్ష్మీ నగర్ ప్రాంత పరిస్థితులు మాత్రం మారడం లేదు. కొన్ని ప్రాంతాల్లో కల్వర్టులు ఎత్తుగా నిర్మించి వదిలివేయడం వల్ల రోడ్డు తగ్గులో ఉండడంతో వర్షపు నీరంతా రోడ్లపై నిలుస్తుంది. అధికారులు రోడ్లపై నీరు నిలవకుండా పోయే మార్గాన్ని కూడా అన్వేషించడం లేదు. లక్ష్మీ నగర్ ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా మురికి కాలువలు ఏర్పాటు చేసి మరుగు నీరు రోడ్లపై నిలవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. కాలనీలో మాంసపు అంగళ్లు ఉండడంతో కుక్కల బెడద కూడా ఎక్కువైందని, చిన్నపిల్లలు వీధుల్లో తిరగాలంటే భయపడుతున్నారు. కుక్కలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలి.



లక్ష్మీ నగర్ అండర్ టన్నల్ కాలువ

దోమలు ఎక్కువయ్యాయి



- ఎం.శివశంకర్, మద్దూర్ నగర్

మద్దూర్ నగర్ కాకతీయ పబ్లిక్ స్కూల్ వెనుక తెలుగు తోట పార్కు పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి దోమలు ఎక్కువై రాత్రులలో నిద్ర లేకుండా పోతుంది. వెంటనే కాలువలు నిర్మించి మురుగునీరు నిలవకుండా వెళ్లేలా చూడాలి. తెలుగు తోట పార్కులలో ఉదయం పూట వాకింగ్ చేయుటకు అనుమతించాలి.

కుక్కలను నియంత్రించాలి



-ఆర్.లక్ష్మణ్‌రావు, లక్ష్మీ నగర్, మద్దూర్ నగర్

మా పరిసర ప్రాంతాల్లో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లల చేతుల్లోని బన్నులు , బ్రెడ్ ప్యాకెట్లు లాక్కొని పోతున్నాయి. ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కలను వీధుల్లో తిరగకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

విద్యారంగ పరిరక్షణకు కృషి చేయండి

- యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల్లో పుల్లయ్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు కృషి చేయాలని యుటిఎఫ్ పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.పుల్లయ్య సూచించారు. శనివారం కర్నూలు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండాను జి పుల్లయ్య ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు యుఆర్ఎ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సదస్సులో జి పుల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు. జి.పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో యుటిఎఫ్‌కు విశిష్ట గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యావ్యవస్థ పరిరక్షణకు యుటిఎఫ్ అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూడా ఎనలేని పాత్ర పోషించిందన్నారు. ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటాలు చేపట్టి అనేక జీవోలను కూడా సాధించిందని అన్నారు. పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతమైనప్పుడే దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అనంతరం కె. సురేష్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యుటిఎఫ్ అనేక పోరాటాలను నిర్వహించి ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రతిపక్ష పాత్ర పోషించిన చరిత్ర యుటిఎఫ్‌కు ఉందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117ను రద్దు చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేసి ఓపిఎస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నవీన్‌పాటి, జిల్లా సహాధ్యక్షుడు జి.హేమంత్‌కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువ, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ఎం జయరాజు, ఇతర జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

పత్తికొండ పట్టణంలోని యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పత్తికొండ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకుడు నోర్సోజి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి భాస్కర్ పత్తికొండ, తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ నాయకులు వీరేష్ , ప్రసాద్ బాబు, రంజాన్‌షరీఫ్, కెపి.రంగస్వామి, సత్యనారాయణ, రవి, నాగభూషణం, అబ్దుల్, సుధా, వెంకటేశ్వరరెడ్డి, నాగేష్, రవీంద్ర, ఇబ్రహీం ఖలీల్ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న పుల్లయ్య

ఆర్‌టిసి సమస్యలను పరిష్కరిస్తాం

- 4 కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి టిజి భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి సమస్యలను అంచెలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ తెలిపారు. శనివారం కర్నూలు-1 డిపో గ్యారేజీలో 4 కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులను, మంత్రి టిజిభరత్, పాణ్యం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రి బస్సు నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్‌టిసిలోని సమస్యలను అంచెలవారిగా, ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు నుండి కర్నూలు, ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్, ఆదోని నుండి కర్నూలు, కర్నూలు నుండి శ్రీశైలంకు నాలుగు బస్సులను, గత నెలలో ఆరు బస్సులను మొత్తం 10 బస్సులను ప్రారంభించు కున్నామన్నారు. కర్నూలు జిల్లాలోని ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయాణించే రోడ్లలో ప్రణాళిక బద్ధంగా కొత్త బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పిస్తామనిఅన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందుగా అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. కర్నూలు బస్టాండ్‌లో ప్రజల సౌకర్యాలను ఇంకా అభివృద్ధి పరిచేలా చర్యలు చేపడతామన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని ఆర్‌టిసిని అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం మొత్తం 10 కొత్త బస్సులను ప్రారంభించామని చెప్పారు. ఆర్‌టిసికి మంచి రోజులు వచ్చాయని, ఇకనుంచి ఆర్‌టిసిని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు, కర్నూలు-1 డిపో మేనేజర్ సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



ఆర్‌టిసి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి టిజి.భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత

అక్రమ తొలగింపులు..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కూటమి సర్కార్ అధికారం చేపట్టి రెండు నెలలు గడవకముందే స్కీమ్ వర్కర్లపై వేధింపులు మొదలయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో విధుల్లో చేరిన వారందరినీ టిడిపి, జనసేన నేతలు టార్గెట్ చేస్తూ పలువురిని అక్రమంగా తొలగిస్తున్నారు. విధుల నుంచి తప్పించి తీరాల్సిందేనంటూ అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు తెస్తున్నారు. తమ సొంత పార్టీ వారిని నియమించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే అనేక మందిని అక్రమంగా తొలగించగా, మిగిలిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లావ్యాప్తంగా 8 వేల మంది అంగన్వాడీ కార్మికులు, 12 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు. వారిని పొమ్మనకుండా పొగ పెట్టే ప్రయత్నాలు పలుచోట్ల సాగుతున్నాయి. ప్రస్తుతం పని చేస్తున్న వారిని తొలగించి, వారికి అనుకూలంగా ఉన్న వారిని నియమించేందుకు రాజకీయ నాయకులు భారీగా సొమ్ములు కూడా దండుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే కూటమి కార్యకర్తలు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నారు. గత వైసిపి పాలనలో స్కీమ్ వర్కర్లపై ఇలానే వేధింపులు, రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ తొలగింపులు జరిగాయి. దీంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగులతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లు సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి వైసిపికి తగిన గుణపాఠం చెప్పారు. రెండు నెలలు కూడా గడవకముందే అధికార పార్టీకి చెందిన స్థానిక రాజకీయ నాయకులు అక్రమ తొలగింపులకు దిగుతున్నారు. ప్రధానంగా వెలుగు విఒఎలను ఇప్పటికే కొన్ని చోట్ల తొలగించారు. విధుల నుంచి తప్పుకోవాల్సిందిగా ఇళ్లకు వెళ్లి బెదిరిస్తున్నారు. దీంతో ఇటీవల కలెక్టరేట్ వద్ద యానిమేటర్లంతా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా కూటమి కార్యకర్తలు వేధింపులు ఆపలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల జిల్లా కలెక్టరేట్ల వద్ద స్కీమ్ వర్కర్లంతా కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.

జలాశయాలకు పోటెత్తిన వరద...

శ్రీశైలం, తుంగభద్ర జలాశయాలకు వరద నీటి ప్రవాహం పోటెత్తింది. ఎగువన ఆల్మట్టి, జూరాల జలాశయాల గేట్లను ఎత్తి కిందికి నీటిని విడుదల చేస్తుండడంతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతున్నాయి. జూరాల, సుంకేసుల నుంచి నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. డ్యామ్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరో వైపు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తాయి. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జిల్లాలోని తుంగభద్ర నది నీటితో కళకళలాడుతోంది.

నిర్లక్ష్యంతో హంద్రీనీవాకు గండి..

ఇప్పుడు అధికారుల పర్యవేక్షణ లోపంతో హంద్రీనీవా కాలువకు గండి పడింది. వెల్దుర్తి మండల పరిధిలోని మల్లేపల్లి పంప్ హౌస్‌కు సమీపంలో సోమవారం ఉదయం కాల్వకు గండి పడింది. దీంతో భారీగా నీరు పంట పొలాల్లోకి చేరాయి. వెల్దుర్తి, కల్లూరు, కోడుమూరు మండలాల్లోని 250 ఎకరాల్లో పత్తి, కంది, మినుము పంటలు నీటమునిగాయి. కాలువలకు మరమ్మతులు చేపట్టకుండా నీరు వదలడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ప్రస్తుతం నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, నీటి ప్రవాహం తగ్గిన తరువాత గండిని పూడ్చే పని చేపడతామని చెబుతున్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని అధికారులకు పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి సూచించారు. శనివారం పత్తికొండ ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ రామలక్ష్మి , పత్తికొండ ,తుగ్గలి, మద్దికేర ,క్రిష్ణగిరి, వెల్దుర్తి ,ఆస్పరి, దేవనకొండ, హాలహర్వి, చిప్పగిరి, దేవనకొండ మండలాలకు తహశీల్దార్లు , డిప్యూటీ తహశీల్దార్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందితో కలసి కలుషితనీరు, జల జీవన్ మిషన్ స్కీంపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు విడుదల చేయడానికి ,నీటి వనరులు, పైప్‌లైన్‌లు, ఫిల్టర్‌బెడ్‌లు, క్లోరినేషన్‌పై ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బందికి తహశీల్దార్లు డిప్యూటీ తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. తహశీల్దార్లు ఎంపిడిఒతో కలిసి పని చేయాలని, అన్ని మినీ వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ జరిగేలా చూడాలని, తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని ఆదేశించారు. విఆర్‌ఒ, విఆర్‌ఎలు, మహిళా పోలీసులు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతున్న బాల్య వివాహాలు గుర్తించి, ఎస్‌హెచ్‌ఒకు (పోలీసులకు) ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంలో మహిళా పోలీసులు బాధ్యత వహించాలన్నారు. మండలంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ పాఠశాలలు, హాస్టళ్లను ప్రతి గురువారం మహిళా పోలీసులచే తనిఖీ చేయించి తహశీల్దార్‌కు నివేదికను అందజేయాలన్నారు. 100 రోజుల కార్యాచరణ భాగంగా తహశీల్దార్లు రికార్డుగది భద్రత, సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని, అన్ని మండల కార్యాలయాల్లో వాచ్‌మెన్‌లు ఉండేలా చూడాలన్నారు.

పల్లేటి కులశేఖర్ కన్నుమూత

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్



తెలుగు సాహిత్యంలో 62 పద్య నాటకాలు, 40 సాంఘిక నాటకాలు రచించిన ప్రముఖ రచయిత పల్లెటి లక్ష్మీకులశేఖర్ శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఇటీవల గుండెపోటు వచ్చి ఆయన కొంత కాలం అనారోగ్యంతో ఉన్నారు. టిజివి కళాక్షేత్రం ఆస్థాన రచయితగా ఆయన రచించిన పద్య నాటకాలు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శించారు. ఇంతవరకు టిజివి కళాక్షేత్రానికి 38 నంది అవార్డులు తోపాటు, ఎన్టీఆర్‌అభినయ, వెంకటేశ్వర, మిర్యాలగూడ సాంస్కృతిక కేంద్రం తెనాలి వీణ అవార్డ్స్ రావడానికి ఆయన రచనలే కారణం. ఆయన మృతి పట్ల టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తిఓబు లయ్య, రంగస్థలం కళా కారులు బాల వెంకటేశ్వర్లు, సంగా ఆంజనేయులు, రాజా రత్నం, జివి. శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ మియా, శామ్యూల్ తది తరులు సంతాపం ప్రకటించారు. ఆది వారం సా యంత్రం 6 గంటలకు పల్లేటి సంస్మ రణ సభ ఉంటుందని నాటకాభి మానులు హాజరు కావాలన్నారు. కోరారు.

జాతీయస్థాయిలో గుర్తింపు తేవాలి

కరాటే క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేసిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

క్రీడారంగంలో కర్నూలు పేరు జాతీయ స్థాయిలో వినిపించేలా క్రీడాకారులు రాణించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూలునగరంలోని చిన్మయ విద్యామిషన్ లో జరిగిన కార్యక్రమంలో కేరళ, విశాఖపట్నంలో జరిగిన కరాటే సెమినార్‌లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్‌ను సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. భూటాన్‌లో జరిగిన ఏషియా పసిఫిక్ సెమినార్లో జడ్జిగా పాల్గొన్న జగదీష్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కేరళ, విశాఖపట్నంలో జరిగిన కరాటే పోటీల్లో కర్నూలు క్రీడాకారులు ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం వల్ల సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా మంచి ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. కరాటే సాధన వల్ల శరీరానికి మంచి వ్యాయామం లభిస్తుందని, దీనివల్ల ఆరోగ్యపరంగా మంచి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కరాటే సాధన వల్ల ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు మనసును నియంత్రణలో ఉంచుకుంటే ఎలాంటి సమస్యలు లేకుండా జీవించవచ్చని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి తాను ఎంచుకున్న రంగాల్లో రాణిస్తారని వివరించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే తత్వం అలబడుతుందని తెలిపారు. దీనివల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు సాగుతారని చెప్పారు. కర్నూలు నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు కరాటేలో మంచి శిక్షణ ఇస్తున్న మాస్టర్ ఆరిఫ్‌ను డాక్టర్ శంకర్ శర్మ అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఆరిఫ్, జగదీష్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు



కరాటే క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

నేడు అన్నమయ్య పద్య నాటకం

ప్రజాశక్తి -కర్నూలు కల్చరల్

టీజీవి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు భక్తఅన్నమయ్య పద్యనాటక ప్రదర్శన ఉంటుందని కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య తెలిపారు. నెల్లూరు లక్ష్మీనసింహ నాట్య కళామండలి కళాకారులు ఎన్.జానకిరామ్‌ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని ప్రదర్శిస్తారని పద్య నాటక అభిమానులు హాజరుకావాలని కోరారు.

కొళాయి కనెక్షన్లపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికీ కుళాయిల సర్వే చేపడుతున్నట్టు నగరపాలక కమిషనర్ పివి.రామలింగేశ్వర్ తెలిపారు. శనివారం పురపాలక శాఖ సంచాలకులు హరినారాయణ, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కర్నూలు ఎస్‌బిఐ కాలనీలోని కౌన్సిల్‌హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కమిషనర్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్, ఎమెనెటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా తొలుత ఇంటింటి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈనెల12న యాప్ ప్రారంభం అవుతుందని, ఆ రోజు నుండి అడ్మిన్, ఎమెనిటీస్ సెక్రటరీ క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి, సర్వే చేసి యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఇఇ రవిప్రకాష్ నాయుడు, ఆర్‌ఒ జునైద్, ఇశ్రాయేల్, ఎఇ జనార్ధన్, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

వయనాడు సమస్యను జాతీయ విపత్తుగా గుర్తించాలి

ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : కేరళ రాష్ట్రం వయనాడు విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకష్ణ డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు మండలం బసాపురం గ్రామంలో వయనాడు కొండ చర్యలు వల్ల వరద ముంపు వల్ల మరణించిన కుటుంబాల బాధితులకు ఆర్థిక సాయం చేయాలంటూ ఇంటింటికి జోల పట్టి సహాయం అడిగారు. ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ వయనాడు జిల్లాలో కొండ చర్యలు విరిగి పడి వరద ముంపు వల్ల 400 మంది మరణించడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం చాలా బాధాకరమని అన్నారు. ఆ ఘటన మానవ సమాజాన్ని కలిసి వేస్తుందని, అలాంటి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రాజకీయం చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. దేశం మొత్తం స్వచ్ఛంద సంస్థలు, మానవతావాదులు వారి శక్తిని బట్టి ఆర్థిక సహాయం చేస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం నేటికీ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా స్పందించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రధాన మంత్రి వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్, గ్రామ రైతులు విశ్వనాథ్, సీతారాముడు ఈశ్వరయ్య హరి కోదండ రాముడు పాల్గొన్నారు. రూ.11 వేల ఆర్థిక సహాయం అందించిన గ్రామ ప్రజలను రామకృష్ణ అభినందించారు.



ఎస్‌ఎండి షరీఫ్ నాయకత్వంలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వరద బాధితులకు సాయం చేయండి : సిపిఎం

కర్నూలు కార్పొరేషన్: కేరళ రాష్ట్రంలో వయనాడు వరద బాధితులకు మానవతా దృక్పథంతో సహాయాన్ని అందించాలని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి షరీఫ్ , నగర నాయకులు ఎస్‌డి.ఖాజాపాషా, మద్దిలేటి, వెంకటేశ్వర్లు,షేక్‌షావలి, నూర్‌బాషా, శ్రీనివాసులు, నాగరాజు నాలుగు బృందాలుగా ఏర్పడి మండి బజార్ నుండి అంబేద్కర్ సర్కిల్, బట్టల షాపులు, బంగారు షాపులు, కోట్ల సర్కిల్ వరకు ప్రజలనుండి ఆర్థిక సహాయం కోరారు. షాపుల వారి నుండి మంచి స్పందన లభించిందని వివరించారు. అబ్దుల్ నయీం, మధు ,గోపాల్ ,మహబూబ్ బాషా, రాజేంద్ర బాబు, గిరి ఫిలప్ ,ఎలీషా, అభిమన్యుడు, ఎల్లప్ప ,ఆంజనేయులు, మత్తయ్య పాల్గొన్నారు.



బస్సాపురంలో వయనాడు బాధితులకోసం విరాళం చేకరిస్తున్న జి.రామకృష్ణ, తదితరులు

ప్రజాశక్తి ఆధ్వర్యంలో

కేరళ రాష్ట్రంలో వయనాడు వరద బాధితుల కోసం ప్రజాశక్తి ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. రేడియో స్టేషన్ సమీపంలోని వైజక్షన్ నుంచి బళ్లారి చౌరస్తావరకు రోడ్డు వెంట దుకాణదారుల నుంచి విరాళాలు సేకరించారు. రూ.8800 సేకరించారు. ఈకార్య క్రమంలో ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య, ఎడిషన్ కమిటీ సభ్యుడు ఎం.మంగయ్య, ప్రజాశక్తి బుక్ హౌజ్ ఇన్‌ఛార్జి జి.మధు, అక్కౌంటెంట్ డి.జయలక్ష్మీ, సబ్‌ఎడిటర్లు ఎం.అయ్యస్వామి, ఎస్.పద్మ, కర్నూలు డివిజన్ ఇన్‌ఛార్జి ఎల్లాగౌడ్, మిషన్ ఆపరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, బి.ప్రవీణ్, ఎన్.మద్దిలేటి, రాజశేఖర్ పాల్గొన్నారు.



కేరళ వయనాడు వరద బాధితుల కోసం విరాళాలు సేకరిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది


నివాళులర్పిస్తున్న నాయకులు

బుద్ధదేవ్ భట్టాచార్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ నాయకులు దేవసహయం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడారు. 1966లో బుద్ధదేవ్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన ప్రమోద్ దాస్ గుప్తా, భీమన్ బోస్, అనిల్ బోస్, సుభాష్ చక్రవర్తి, శ్యామల చక్రవర్తి వంటి వారు ఆయనను రాజకీయాల వైపు మళ్లించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. జ్యోతిబాసు ఆరోగ్యం, వయోభారంతో ఇబ్బంది పడడం వల్ల 2000 నుంచి 2011 వరకు పశ్చిమ బెంగాల్‌కు ఏడో ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ సేవలందించారని తెలిపారు. ఆయన ఎక్కడా అవినీతి, అక్రమాలకు పాల్పడకుండా చివరి నిమిషం వరకు ప్రభుత్వం కేటాయించిన రెండు గదుల ఇంటిలో నివసించారని చెప్పారు. సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, బాబు, నాగరాజు, కెవిపిఎస్ నాయకులు ఆంథోని, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, పాల్గొని మాట్లాడారు. నాయకులు అబ్దుల్లా, కృష్ణ, తిమ్మన్న, రాజు, రాఘవేంద్ర, సుధాకర్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

విశ్వ క్రీడల్లో హాకీ జట్టు అద్భుత ప్రదర్శన


ధ్యాన్‌చంద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్రీడాకారులు

ప్రజాశక్తి - ఆదోని

విశ్వ క్రీడల్లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుత ప్రదర్శన కనబరచి వరుసగా రెండోసారి కాంస్య పతకం సాధించడం గర్వకారణమని సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు నరసయ్య, ఖలీల్ అహ్మద్, నరసింహులు తెలిపారు. శనివారం ఆదోని జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భారత పురుషుల హాకీ జట్టు అద్భుతమైన ప్రదర్శన కనపరిచి తృటిలో బంగారు పతకాన్ని కోల్పోయిందని తెలిపారు. వందల కోట్ల మంది క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగించి దేశానికి హాకీ క్రీడలో పూర్వ వైభవాన్ని తీసుకొస్తారని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయులు రామన్న, ఓబన్న, ఈరన్న, రాము, రమేష్, రవి, బాలు, నరసింహ రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - దేవనకొండ

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు. దేవనకొండ గ్రామంలోని బీసీ బిల్డింగ్ కాలనీ వాసులు నూతనంగా నిర్మించుకున్న ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే విరుపాక్షిని శాలువా, పూలమాలతో సన్మానించారు. మండలంలోని గుమ్మరాళ్ల గ్రామానికి వెళ్లారు. వైసిపి నాయకులు, సర్పంచి భాగ్యమ్మ భర్త నరసింహయ్య స్వామి 11 రోజుల దిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, వైసిపి నాయకులు పల్లెదొడ్డి చంద్రన్న, గుడిమిరాళ్ల సుధాకర్, మద్దిలేటి, రామాంజనేయులు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానిస్తున్న బీసీ కాలనీవాసులు


పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- రోడ్డుపైనే మురుగునీరు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. ఆ దుర్వాసనకు ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలుతున్నాయి. అధికారులు స్పందించి పారిశుద్ధ్య నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదోని మండలం సుల్తాన్‌పురం, పెసలబండ, కపటి, ఇస్వి, జాలమంచి గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. గ్రామాల్లో సిసి రోడ్ల కంటే ఎక్కువ ఎత్తులో డ్రెయినేజీ నిర్మించడంతో రోడ్డుపై మురుగునీరు నిలుస్తోంది. మరికొన్ని గ్రామాల్లో సరైన సిసి రోడ్డు, డ్రెయినేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దోమలు వృద్ధి చెంది, గ్రామస్తులు అనారోగ్యాలకు గురవుతున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. మరికొన్ని కాలనీల్లో సిసి రోడ్లు వేసి, డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో రహదారులు బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బంది అవుతోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

నిలిచిపోయిన నిధులు

గ్రామ పంచాయతీలకు ప్రతి నెలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందాల్సిన నిధులు రావడం లేదు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఉన్న నిధులతోనే తాత్కాలిక పనులు చేపడుతున్నారు. కొన్ని పంచాయతీల్లో నిధులు లేకున్నా, సర్పంచులు, కార్యదర్శులు చేతి నుంచి ఖర్చు చేసి బిల్లులు పెట్టినా, నిధులు మంజూరు కావడం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు, ఇతర సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

సమస్యల పరిష్కార దిక్సూచి యుటిఎఫ్

- ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాకావిష్కరణలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఉపాధ్యాయ సమస్యల పరిష్కార దిక్సూచి యుటిఎఫ్ అని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.నాగమణి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప తెలిపారు. శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్ణోత్సవ పతాకాన్ని ఎమ్మిగనూరు ప్రాంతీయ కార్యాలయంలో నాగమణి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు బిజి.మాదన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు యుటిఎఫ్ సాధించిందని తెలిపారు. అప్రెంటీస్ వ్యవస్థ రద్దు, బదిలీలో కౌన్సెలింగ్ విధానం, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు, ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంటు స్కీం, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధనలో యుటిఎఫ్ కృషి అమోఘమని కొనియాడారు. అనంతరం స్వర్ణోత్సవ క్రీడా సంబరాల్లో భాగంగా వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు ప్రజావైద్యులు డాక్టర్ జి.మాలకొండయ్య ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా, రాష్ట్ర, మండలాల నాయకులు దేవపాల్, కౌలన్న, వై.రామాంజనేయులు, బి.రాఘవేంద్ర, మల్లారి నాగరాజు, ఎం.రాజు, లతీఫ్, పాపయ్య, శివకుమార్, ప్రసాద్, గురుస్వామి, గుమ్మల బాబు, సుధాకర్, విజయ్ కుమార్, రవికుమార్, కె.భాగ్యరాజు, జి.నారాయణ, ఆంజనేయులు, ఎన్.నాగరాజు, వెంకట్రాముడు, తులశమ్మ, సుమలత, సుశీలమ్మ, బి.ఉమా, విజయలక్ష్మి, శంకర్ నాయక్, నల్లారెడ్డి, శ్రీనివాసులు, హనీఫ్, బి.రామాంజనేయులు, సంపత్, హుస్సేని, నాగరాజు, రాజు పాల్గొన్నారు. **ఆదోని**లోని మున్సిపల్ పాఠశాల ఆవరణలో విశ్రాంత ఉపాధ్యాయులు వాణికుమారి, విరుపాక్షిలు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, శ్రీనివాసులు, సునీల్ రాజ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థుల కోసం పదో తరగతి టెస్ట్ పేపర్లు అనుభవజ్ఞులతో తయారు చేయించి అందుబాటు ధరలో అందిస్తోందన్నారు. వయోజన విద్యా కేంద్రాలు నడపడంలో, అక్షర దీక్ష ఉద్యమాన్ని విస్తరించడంలో, విజయవంతం చేయడంలో యుటిఎఫ్ పాత్ర గణనీయమైందని తెలిపారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థల ఏర్పాటులో తన సహకారాన్ని అందించిందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమాజానికి తోడుగా నిలబడిందన్నారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారిని ధీటుగా ఎదుర్కోవడంలో, ప్రజలకు మనోధైర్యం అందించడంలో, నిరుపేదలను ఆదుకోవడంలో యుటిఎఫ్ అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఇద్దరు రాష్ట్ర కార్యదర్శులను కోవిడ్ కారణంగా కోల్పోయినప్పటికీ వెనుకడుగు వేయలేదన్నారు. కుముదిని, నాగలక్ష్మి, కళావతి, అరుణ, జ్యోతి, కల్యాణి, వీరశిరి, పాపయ్య, భోజరాజు, నరసయ్య గౌడ్, శివకుమార్ గౌడ్, నారాయణ, ఫయాజ్, రమణ, లింగన్న, మల్లికార్జున, హనుమంతు, సిద్ధప్ప, విష్ణు, రిషికేశ్, నాగేష్, సిద్ధప్ప, రుద్రాముని, పెద్దయ్య, సుధాకర్, ఓంకార్, అమరేష్, పర్వీన్, రంగన్న, హుస్సేని, తేజ పాల్గొన్నారు. **నందవరం** మండలంలోని ముగతి గ్రామ సర్కిల్‌లో యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీదు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప, జిల్లా కార్యదర్శి దేవపాల్, సీనియర్ నాయకులు దేవసహాయం, అబ్దుల్ రహిమాన్, ఆంజనేయులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రాముడు, నీలి నాగరాజు, మల్లారి నాగరాజు, శ్రీనివాసులు, నరసింహులు, వీరభద్రయ్య, హుస్సేని, నాగరాజు, పరమేష్, దుబ్బన్న, భాగ్యరాజు, గుమ్మల బాబు, కె.రాజు, ఇస్సాక్, ఎం.రాజు, రవికుమార్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో జెండావిష్కరణలో నాయకులు


ఆదోనిలో పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు


నందవరంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు


మృతి చెందిన రైతు మల్లయ్య

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి మండలం బిల్లేకల్లు గ్రామానికి చెందిన రైతులు గొల్ల మల్లయ్య (49) విద్యుదాఘానికి గురై మృతి చెందారు. శనివారం పత్తి పొలంలో గుంటక పాస్తుండగా విద్యుత్ తీగ తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిఐ మస్తాన్ వలీ సంఘటన స్థలానికి చేరుకొని, రైతు మృతి పట్ల పొలంలో పరిశీలించారు. పొలంలో పడి ఉన్న మృతదేహాన్ని ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పచెబుతామన్నారు. మృతునికి భార్య జయమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మస్తాన్ వలీ తెలిపారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న అఘోరాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని శనివారం అఘోరాలు దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థుల ఆశీస్సులు పొందారు.


దర్శించుకుంటున్న అఘోరాలు

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), KURNOOL

O.S. No. 18/2024

J. B. Rameshwari --Plaintiff

VERSUS

V. Usha Sri --Defendant

SUMMONS

To:
Smt V. Usha Sri, W/o. V. Srinivasulu, aged 40 years, residing at House No. 9D/3-52-4-A7, Balaji Nagar, Kurnool City & District.

You are hereby informed that the plaintiff has filed a suit against you under the above-mentioned number to recover the amount due from you as per the promissory note dated 05.08.2023. Therefore, you, the defendant, are required to appear before this court on 10.09.2024 at 10:30 AM and make your submissions. Failure to do so will result in an ex-parte decision being made.

//BY THE ORDER OF THE COURT//

Sri B. Mohana Krishna
Advocate for Plaintiff,
Kurnool.

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), KURNOOL

I.A. No. 14/2024 IN O.S. No. 18/2024

J. B. Rameshwari --Petitioner

VERSUS

V. Usha Sri --Respondent

SUMMONS

To:
Smt V. Usha Sri, W/o. V. Srinivasulu, aged 40 years, residing at House No. 9D/3-52-4-A7, Balaji Nagar, Kurnool City & District.

You are hereby informed that the plaintiff has filed a suit against you under the above-mentioned number to recover the amount due from you as per the promissory note dated 05.08.2023. Therefore, you, the defendant, are required to appear before this court on 10.09.2024 at 10:30 AM and make your submissions. Failure to do so will result in an ex-parte decision being made.

//BY THE ORDER OF THE COURT//

Sri B. Mohana Krishna
Advocate for Petitioner
Kurnool.


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట గ్రామంలో పొంతల వెంకటేష్ కుటుంబానికి టిడిపి నాయకులు ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు, మాధవరం మాజీ సర్పంచి ఎన్.రఘునాథ్ రెడ్డి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం టిడిపి కార్యకర్త పొంతల వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రఘునాథ్ రెడ్డి వెంకటేష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మట్టి ఖర్చులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వెంకటేష్ కుటుంబానికి మాధవరం రామిరెడ్డి కుటుంబంతో పాటు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. టిడిపి నాయకులు రాఘన్న, రంగన్న, నాగన్న, రవి, నీసన్న, మహేష్ నాయుడు ఉన్నారు.

బైక్‌ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి - హాలహర్వి

బైక్‌ల దొంగను అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఎస్.నరేంద్ర తెలిపారు. మండలంలోని హాలహర్వి పోలీసు స్టేషన్‌లో పత్తికొండ డీఎస్పీ ఆదేశాలు, ఆలూరు సిఐ ఉత్తర్వులతో సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారురు. హాలహర్వి మండలంలోనే కాకుండా ఆదోని, బళ్లారి పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగలించి తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిని అరెస్టు చేశారు. హాలహర్వి గ్రామంలోని ఆలూరు రోడ్డులో గల పెట్రోల్ పంపు దగ్గర అరెస్టు చేసి, అతను దొంగలించిన వివిద కంపెనీలకు చెందిన మొత్తం 13 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.


దొంగను చూపుతున్న పోలీసులు

పక్కనే ఉన్నా నాట్ కవరేజ్ ఏరియా

- ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌తో వినియోగదారులకు తలనొప్పి - వారంలో రెండు, మూడు సార్లు ఇదే పరిస్థితి - ఆందోళన చెందుతున్న వినియోగదారులు

ప్రజాశక్తి - హోళగుంద

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ తలనొప్పితో పాటు బిపి కూడా తెప్పిస్తోందని వినియోగదారులు వాపోతున్నారు. పక్కనే ఉన్నా 'నాట్ కవరేజ్ ఏరియా' అంటూ ఇబ్బంది పెడుతోందని పేర్కొంటున్నారు. వారంలో రెండు, మూడు సార్లు ఉదయం నెట్‌వర్క్ పోతే సాయంత్రానికి కూడా సరి చేసే నాథుడే లేడని, పక్కన ఉన్నా నాట్ కవరేజ్ ఏరియా అని చెప్పడం, లేకపోతే రెండు, మూడు నిమిషాలు నిశ్శబ్దమవ్వడం, వాట్సాప్‌లో ఈ-మెయిల్ ఐడిలు ఓపెన్ కాకుండా ఉండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించారు. బిఎస్ఎన్ఎల్, జియో, ఇతర నెట్‌వర్క్‌లతో పోలిస్తే ఎక్కువమంది వినియోగదారులు ప్రస్తుతం ఎయిర్టెల్ నెట్‌వర్క్‌ను వినియోగిస్తున్నట్లు సమాచారం.

సకాలంలో స్పందించని సిబ్బంది

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సంస్థ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగరాదని డివిజన్, జిల్లా స్థాయిల్లో సిబ్బందిని ఏర్పాటు చేసింది. నెట్‌వర్క్ ఎక్కడన్నా డౌన్ అయిన వెంటనే పునరుద్ధించేందుకు రూ.లక్షలు ఖర్చు చేసి సిబ్బందిని ఏర్పాటు చేసుకొని నెలనెలా జీతాలు చెల్లిస్తోంది.

వినియోగదారుల పెంపుపైనే శ్రద్ధ

ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సంస్థ వినియోగదారులను పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ వినియోగదారులకు నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో అందించడంలో లేదని వినియోగదారులు మండిపడుతున్నారు. నెలనెలా ప్రీ పెయిడ్, పోస్ట్ పెయిడ్ అని ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నా.. వినియోగదారుల సౌకర్యార్థం నెట్‌వర్క్ అందించడంలో ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు. రెంటల్ చెల్లించడంలో ఒక్కరోజు ఆలస్యమైనా వెంటనే రీఛార్జ్ చేసుకోవాలని చెబుతారని పేర్కొంటున్నారు. ఇలా వారంలో రెండు, మూడు రోజులు నెట్‌వర్క్ పోతే.. ఆ రోజులకు సంబంధించిన నెట్‌వర్క్ సంస్థ చెల్లిస్తుందా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

టెలికాం శాఖాధికారులు ఎయిర్‌టెల్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

వినియోగదారులను మోసం చేస్తున్న ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సంస్థపై ప్రభుత్వ టెలికాం శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. వినియోగదారులు చెల్లిస్తున్న రీఛార్జీ పైకానికి తగ్గట్టుగా నెట్‌వర్క్ అందించేలా చూడాలని కోరుతున్నారు.

ఫ్రీక్వెన్సీ పెంచాలి

వినియోగానికి తగిన ఫ్రీక్వెన్సీ లేకపోవడంతో వినియోగదారులకు ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ తలనొప్పిగా మారింది. గంటకోసారి నెట్‌వర్క్ స్టక్ కావడమే కాకుండా కాల్స్ అవుట్ గోయింగ్, ఇన్‌కమింగ్ లేక 10, 15 నిమిషాల పాటు పూర్తిగా నిశ్శబ్దమవుతోంది. ఎయిర్‌టెల్ యజమాన్యం ఫ్రీక్వెన్సీ పెంచి, వినియోగదారులకు సహకరించాలని కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

- సిఐ మంజునాథ్


మాట్లాడుతున్న సిఐ మంజునాథ్

ప్రజాశక్తి - కౌతాళం

నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోసిగి సిఐ మంజునాథ్ కోరారు. శనివారం సైబర్ నేరాలపై కౌతాళం అంబేద్కర్ సర్కిల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొంతమంది కేటుగాళ్లు ఫోన్ చేసి 'మీ అకౌంటు బ్లాక్ అయిందని, మీకు ఫలానా లాటరీ తగిలిందని, మీ ఒటిపి నెంబర్లు చెప్పండంటూ ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ సమస్య రాకుండా ప్రజలు సహకరించాలని కోరారు. అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు ఇంటర్‌నెట్ పరికరాలు విరాళం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మండలంలోని కడివెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇంటర్‌నెట్ పరికరాలను విరాళంగా అందజేశారు. శనివారం కడివెళ్ల గ్రామానికి చెందిన ఎమ్మిగనూరులో గల రావూస్ డిగ్రీ కళాశాల, దీక్ష కళాశాల కరస్పాండెంట్ బి.తిరుమలరెడ్డి పాఠశాలకు ఇంటర్‌నెట్ సౌకర్యం కోసం పది రూములకు కేబుల్‌తో పాటు రూటర్స్‌ను అందజేసి ఇన్‌స్టాల్ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు తిరుమలరెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సౌకర్యం కల్పించడం పట్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.


తిరుమలరెడ్డిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని డేగలపాడు గ్రామంలో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే విరుపాక్షి హాజరయ్యారు. శనివారం బాలాంజనేయులు కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య హాజరయి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బాలాంజనేయులు ఎమ్మెల్యే విరుపాక్షిని, సొసైటీ మాజీ ఛైర్మన్ మల్లికార్జునను జూటూరు మారయ్యను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ధనుంజయ, లాలు స్వామి, లింగన్న, ఓలయ్య, బం బం స్వామి పాల్గొన్నారు.


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జికోర్టు : కర్నూలు
O.S.No.1047/2023

సి.ఎ.వెంకటేశ్వర్లు. ...వాది

వర్సెస్

శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, రెప్రజెంటేడ్ / ఛైర్మన్ డాక్టర్ బి.జాన్సిలక్ష్మిబాయ భర్త లేట్ బి.ఎస్.రావు, భగీరథభవన్, బి.తాండ్రపాడు, సఫా ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావాసమన్లు

పై నెంబరు దావాలో వాది ప్లెయింట్ దాఖల స్థిరాస్థిని ఖాలి చేసి స్వాధీనం చేయమని మరియు షెడ్యూల్ ఆస్థిలో అన్యాక్రాంతముగా కట్టబడిన కట్టడములు తీసివేయమని మరియు కోర్టుఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణలున్న 29-08-2024వ తేదిన పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరు అయి తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు

House site plots No.217 and 218 measuring 266.66 sr yards situated in sy.No.171/6 of B.Thandrapadu village, grama panchayat limits (Maruthi Mega Hills) of kurnool mandal within the registration district of kurnool and with in the sub Registration district of kurnool with the following particulars
Measurments :-
Eastern side :- 40 Feet
Western side :- 40 Feet,
Northern side :- 60 Feet,
Southern side :- 60 Feet
Total :- 266.66 sq yards
Boundaries:-
East - Plot No.219, West 30 Feet width road,
North : Plot No.243, 244, 245,
South : plot No.216

ఎస్.జయరాజ్,
వాది పరం అడ్వకేట్, కర్నూలు.